# విరహం A

## ప్రతాప రవిశంకర్

ఆ రాత్రి జోగారావుకు నిద్ర పట్టలేదు. ఎంతో ప్రయత్నం చేశాడు. కానీ సాధ్యం కాలేదు ఎలా నిద్ర పడుతుంది? ఒంటరి పడక. రోజూలా కాదు. రోజూ ఐతే మెత్తని పడక. ఆ పడకంటే మెత్తని, నునువెచ్చని పువ్వులాంటి మేనితో పక్కనే శ్యామల. కానీ ఇప్పుడో? ఏమీలేదు. అన్నీ తీపి గుర్తులు-మధురమైన జ్ఞాపకాలు. మనసును నిలవనీయటం లేదు. నిద్రను రానివ్వటం లేదు. విరహం ఇంత భారమా?

పక్క మీదనుంచి లేచి కూర్చున్నాడు. బల్లమీది సిగరెట్టు పెట్టె తీసుకుని ఓ సిగరెట్టు ముట్టించాడు. ఆ తర్వాత కిటికీ తలుపులు తెరిచాడు. చల్లగాలి రివ్వున లోపలకు దూసుకు వచ్చింది.

విరహంతోపాటు చలి కూడా బాధిస్తోంది. డిసెంబర్ నెల చివరి రోజుల్లో చలి తనని ఎరగా వేసి శ్యామల ఆ ఉత్తరం రాగానే వెళ్లిపోయింది. ముందు తను అంగీకరించలేదు. వద్దన్నాడు. నవ్వింది. ఆ నవ్వులో ఏదో మత్తు వుంది. అందుకే తను దీనంగా చూశాడు.

''ఎందుకా దీనత్వం?'' అన్నది శ్యామల.

''నీకు తెలుసు శ్యామలా'' అన్నాడు తను.

''తెలుసు. కానీ తప్పదు. నాలుగు రోజులు ఎలాగో ఓర్చుకోండి. నేను మాత్రం అక్కడ సుఖంగా వుండగలనా? మనసంతా మీమీదే-ప్లీజ్...నాకోసం...''


దగ్గరుండి జోగారావే భార్య శ్యామలను బస్సెక్కించాడు. శ్యామల అక్క కూతురు పెద్దమనిషి అయిందిట. వెంటనే చెల్లెల్ని రమ్మని రాసింది అక్కయ్య.

భార్యను బస్ ఎక్కించి ఆఫీసుకు వెళ్లాడు. ఆఫీసు పనిలో వున్నంతసేపూ అతడికేమీ అనిపించలేదు. ఇంటికి వచ్చాక, ఇల్లంతా బోసిగా వుంది. ఒకటి పడుతున్న కొద్దీ ఇంట్లో శ్యామల లేని లోటు బాగా కనపడింది. ఇక రాత్రయింది. పడక మీదికి చేసరికి నిజంగా నరకమనిపించింది జోగారావుకు.

ఈ రాత్రి గడిచేదెలా?

చేతిలో వున్న సిగరెట్ ముక్కను బయటకు విసిరి కిటికీ తలుపులను మూసి వచ్చి టీవీ ఆన్ చేశాడు. ఛానల్స్ మార్చాడు. స్టార్ మూవీస్ దగ్గర ఆపాడు. టీవీ ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

అదేదో శృంగార సినిమాలా వుంది. ముద్దులు, కౌగిలింతలు. మూడొంతులు ఇద్దరికీ బట్టలు లేవు. ఆ సినిమా చూస్తుంటే జోగారావు విరహం ఇన్నో రెట్లు పెరిగిపోయింది. కానీ నిద్ర మాత్రం రాలేదు. చూస్తూనే వున్నాడు. అగ్నికి ఆజ్యం తోడయినట్లయింది.



ఇప్పుడేమిటి చెయ్యటం?

టీవీ ఆఫ్ చేశాడు.

మళ్లీ బెడ్‌మీద పడుకున్నాడు. కళ్లు మూసుకున్నాడు. నిద్ర రాలేదుకానీ కనుల ముందు నవ్వుతున్న శ్యామల రూపం కదలాడింది.

కళ్లు తెరిచాడు.

ఏమిటి తనకీ శిక్ష?

''శ్యామలా'' పైకే అన్నాడు జోగారావు. ఎక్కడున్నది శ్యామల? ఎంతో దూరంలో వుంది.

జోగారావును విరహాగ్నిలోకి నెట్టి తను ఎక్కడో వుంది. ఇప్పుడు జోగారావు ఆ అగ్నిలో శలభంలా మాడిపోతున్నాడు.

మళ్లీ బెడ్‌మీద నించి నిల్చున్నాడు జోగారావు. ఏమీ తోచటం లేదు. పిచ్చిగా వుంది.

తలుపు తెరిచాడు.

బయటకు వచ్చి పువ్వుల మొక్కల మధ్యనుంచి నడుస్తూ వచ్చి గేటు దగ్గర నిల్చున్నాడు. రోడ్డు నిర్మానుష్యంగా వుంది. వరుసగా అన్ని ఇళ్ల తలుపులూ మూసి వున్నాయి. కిటికీ సందుల్లో నుంచి దీపాల వెలుతురు సన్నగా బయటకు పడుతోంది. బయట చలిగా వుంది. వీధి దీపాలు వెలుగుతున్నాయి.

దూరం నుంచి ఏదో మోటారు వాహనం

వస్తోంది. జోగారావు చూస్తున్నాడు. నిముషంలో అది చేరువయింది. ఎంబాసిడర్ కారు. వెనుక సీట్లో భార్యాభర్తలు కూర్చున్నారు. వీధి దీపం కాంతి వాళ్లమీద పడిన ప్పుడు చూశాడు. ఆమె నవ్వుతోంది. జోగారావుకు మళ్లీ శ్యామల గుర్తుకొచ్చింది. శ్యామల కూడా అలాగే నవ్వుతుంది. వెన్నెల విరిసినట్టు- మల్లెలు కురిసి నట్టు-ఎంతో స్వచ్ఛంగా, అందంగా. గేటు మీద రెండు చేతులు వుంచి చలిని భరిస్తూ అక్కడే నిల్చున్నాడు జోగారావు.

అతడి ఆలోచనలన్నీ శ్యామల మీదికి పరుగులు తీస్తున్నాయి.

శ్యామల నవ్వు తనని ఏదో మ...్ర లో ముంచివేసింది. ఆ నవ్వుతో తను పరవశించి పోయాడు. సర్వం మరచిపోయా.... ఆ నవ్వు చూసే శ్యామలను తను పెళ్లి చేసుకు న్నాడు. ఒక్క నవ్వేనా? శ్యామలలో అణువణువూ అందమైనవే. ...వ్యమైన గొంతు, అందమైన నడక-నిర్మలమైన చూ...లు.

భర్తను పూర్తిగా అర్థం చేసుకునే భార్య దొరకటం కూడా నిజంగా ఓ అదృష్టమే. తనకు అలాంటి అదృష్టం దొరికి... శ్యామల తన భార్య అయింది. తనకేం కావాలో ఆమెకి బాగా తెలుసు. పడక గది...తను ఎలా ప్రవర్తిస్తే తను పరవశించిపోతాడో శ్యామలకు అద్భుతంగా తెలుసు. శ్యామల తో ప్రతిరాత్రీ ఓ వసంత రాత్రి...

ఇప్పుడేదీ ఆ వసంత రాత్రి? ...దు. ఇది తనపాలిట కాళరాత్రి.

తల విదిలించాడు జోగారావు.

చలిగాలి చల్లదనం శరీరంలో ప్రవేశించి క్రమంగా అంతటా ప్రవహిస్తోంది. విరహం పురులు విప్పుతోంది. ఆ...డ్ని నిలవనీయటం లేదు. ఇక్కడ మాయమై అక్కడ శ్యామ ల దగ్గర ప్రత్యక్షమ...యితే బావుండు అనిపించింది. అలా జరగటానికి ఇది మాయల సినిమా కాదు. జీవితం.

శ్యామల తలపులు అతడిని ...ంకా వెంటాడుతూనే వున్నాయి. ఓరోజు ఉదయం ఏదో విషయ మై శ్యామలతో తన గొడవ పడ్డాడు. ఇద్దరూ మాట్లాడుకోలేదు.

రాత్రయింది. పడుకున్నారు. రోజులాలా కాదు. ఇద్దరి మధ్య ... దూరం. చెరోవైపు. తనకయితే నిద్ర రావడం లేదు. ...ను నిద్రపోయినట్టుంది. రాత్రి గురించి ఆలోచించ కుండా తొందరపడి శ్యామలతో ...డవ పడినందుకు బాధ కలిగింది. తప్పుదు. తనే సాహసించాలి. శ్యామల నిద్రలో ...ంది. చిన్నగా దగ్గరగా జరిగా...డు. నడుం మీద చెయ్యి వేశాడు. తలపైకెత్తి శ్యామ...ను చూస్తున్నాడు. కళ్లు ము...కుని వున్నాయి. అలా చూస్తూనే వున్నాడు. శ్యామ... మొహం ఎంతో అమాయకంగా వుంది. ఉన్న ట్టుండి శ్యామల వెల్లికింతలా తి... తనని మీదకి లాక్కుంది. ఉ...రి బిక్కిరయ్యాడు.

''నువ్వు నిద్రపోలేదా?'' ఆ...ర్యంగా అడిగాడు.

''ఊహూ..మీతో గొడవ పడినందుకు బాధపడుతూ మీరు నాకు దగ్గరవ... ఎదురుచూస్తూ పడుకున్నాను. అయినా ఎంతసేపూ నా మొహాన్ని చూడటం? వేరే పనిలేదా?''

అంతే..ఆపైన ఇద్దరూ ఒక్కటే...

దూరంనించి ఎవరో వస్తున్నట్టున్నారు. చూస్తున్నాడు జోగారావు. వస్తున్నవాళ్లు దగ్గరయినారు. రెండో ఆట సినిమా వదిలినట్టున్నారు. చూసిన సినిమా కబుర్లు చె... కుంటూ వెళుతున్నారు. అర్ధరాత్రి దాటిందా?

ఎంతదూరమీ రాత్రి? ఈ రాత్రి గడుస్తుందా? మరచిపోలేని రాత్రి-

''ఏంటయ్యగోరూ అమ్మగోరు లేరా?''

ఉలిక్కిపడి చూశాడు జోగారావు.

రోడ్డుమీద నిల్చున్న పాతికేళ్ల ఆడమనిషి కనపడింది. గుర్తించాడు. పనిమనిషి మాణిక్యం.

''లేదు. ఊరెళ్లింది. నువ్వెప్పుడొచ్చావ్ పూర్నించి''

''పొద్దుటే వొచ్చాను. రేపు పన్లోకి రమ్మంటారా?''

''వచ్చేయ్..ఇప్పుడెక్కడినించి..సినిమానించా?'' అనడిగాడు మాణిక్యాన్ని వీ... దీపం వెలుతుర్లో ఆశగా చూస్తూ-

''ఆ..పూర్నించి నాతో మా పిన్నమ్మ కూతురొచ్చింది... ఇద్దరం సినిమాకి పోయాం..మీరేంది యిప్పుడు ఈ జాగారన..'' అంటూ నవ్వింది.

''నిద్ర రావడం లేదు. ఏం చేసేది?'' అన్నాడు జోగారావు ఏదయినా మార్గం వుంటే చూపమన్నట్టు.

''దుప్పటి ముసుగుపెట్టండి. అదే వస్తుంది నిద్దర'' అంటూ పిన్ని కూతురితో కలిసి వెళ్లిపోయింది మాణిక్యం.

అలా వెళుతున్న మాణిక్యాన్ని దీనంగా- ఆశగా చూశాడు అతను. పక్కనే ఇంకో మనిషి వుంది. మాణిక్యం ఒంటరిగా వున్నట్టయితే ఏదోలా ఈ రాత్రి తనని విరహ బాధనించి తప్పించమని ప్రాధేయపడే వాడు. కానీ కుదర్లేదు. అయినా ఓ ప్రయత్నం చేస్తే ఎలా వుండేదో? దూరమయిన మాణిక్యాన్ని పేరుపె... గట్టిగా పిలవాలనిపించింది. అంతధైర్యం ఎందుకు... మాణిక్యాన్ని మొగుడు వదిలేశాడు.

డామిట్! అనుకున్నాడు తనని తాను తిట్టుకుంటూ-

పక్కన మనిషి వుంటేనేం? ఎన్నేళ్లున్నాయి. నిండా పదిహేనేళ్లు లేవు. పక్కకు పి... మాట్లాడితే మాణిక్యం ఆ అమ్మాయిని ఎలాగో తనే మేనేజ్ చేసుకునేది. తను తప్పు...శాడు. బంగారం లాంటి అవకాశాన్ని వెధవలా వదులుకున్నాడు. మాణిక్యం గురించి తనకెప్పుడూ ఇలాంటి ఆలోచన లేదు. అందుకే ఆ ప్రయత్నం చెయ్యలేదు. ఇప్పు...యినా ఈ ఆలోచన తనదగ్గర లేని శ్యామల రగిలించిన విరహాగ్ని గురించే-

మాణిక్యం పూర్తిగా దూరమయ్యింది.

ఆలోచనలు మాత్రం ఇంకా మాణిక్యం చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ రాత్రి ఎలాగో గడిస్తే తెల్లారి మాణిక్యం పనిలోకి వస్తుంది. అప్పుడే తన కోరికను మాణిక్యం ముందు వుంచవచ్చు. తప్పకుండా మాణిక్యం ఒప్పుకుంటుంది. అవును. అలా చెయ్యాలి.

గేటుమీదనించి చేతులు తీశాడు జోగారావు. అంతా బాగానే వుంది.

కానీ- ఈ రాత్రి ఎలా గడుస్తుంది? ఈ రాత్రి ఈ భయంకరమయిన ఒంటరిత... నించి బతికి బయట పడితేకదా రేపు ఉదయం తను మాణిక్యంతో ఏమయినా-

సరిగ్గా అప్పుడే రోడ్డుమీద ఓ రిక్షా వస్తూ కనపడింది. కొంచెం దూరంగా రిక్షాలో కూర్చున్న మనిషిని ఓ ఆడదానిగా గుర్తించాడు. అతడి కళ్లు పెద్దవైనాయి. రిక్షా ద...

## సైక్లింగ్‌తో సెక్స్



ఆధునిక నాగరికత పుణ్యాన మనం సైకిళ్లకు దూరంగా జరిగి కార్ల వైపు మొగ్గుచూపుతున్నాం. సంపాదనా, సుఖాలతో పాటుగా పురుషుల్లో ఇంపొటెన్సీ, మూడ్ లేకపోవడం, సెక్సువల్ సమర్థత తగ్గిపోవటం లాంటివి పెరుగుతున్నాయి. పరిశోధకులు చెప్పేదాన్ని బట్టి చూస్తే రోజుకు ఓ అరగంట సేపు సైక్లింగ్ చేస్తే పురుషుల్లో సెక్స్ సామర్థ్యం పెరుగుతుందట. సైకిల్ త్రొక్కటం వల్ల ఉదరం, నాభి, తొడ తదితర కండరాలకు బలం చేకూరటమే కాకుండా జననేంద్రియాలకు సక్రమంగా రక్తప్రసరణ సరఫరా అవుతుందిట. ఆ కారణంగా సెక్స్ సామర్థ్యం ఇనుమడిస్తుందని పరిశోధనల్లో తేలింది. కాబట్టి మీరూ ఈరోజు నుంచే సైక్లింగ్ మొదలుపెట్టటం నిజంగా బెస్ట్.

-ఆదెళ్ల

శకు వచ్చింది. నల్లగా, కొంచెం ల )గా వున్న యువతి రిక్షాలో కొంచెం వెనక్కు వాలి కూర్చుంది. తలనిండా మల్లె లు. కొంచెం ఎక్కువగా చేసుకున్న అలంకరణ. ఓ ముసలతను రిక్షా తొక్కుతున్నాడు ఆ యువతిని చూడడంతోనే ఆమె ఏదో కంపెనీకి చెందిన స్త్రీ అని గుర్తించాడు జ గారావు. విరహానికి, మోహానికి సంబంధించిన పనిమీదనే వెళుతుందని అనుకున్నా డు. అప్పుడే ఆ స్త్రీ కూడా జోగారావు కళ్లలో జ్వలిస్తున్న విరహ వేదనను గుర్తిం చట్టు-అదృష్టహీనుడా మమ్మల్ని మరచిపోయావా? మేమంతా వున్నది దేనికి? మీ విరహాగ్నిని చల్లార్చటానికి కాదా? అన్నట్టు చూసి ఓ నవ్వు నవ్వింది.

ఆడది ఎక్కిన రిక్షా దాటిపోయి ది-ఆడదాని తల్లో మల్లెల సౌరభాన్ని జోగారావుకు మిగిల్చి. విరహం పేట్రేగిపోయి ంది.

ఓ కాంతికిరణం కనపడింది జ గారావుకి-

ఓ నిర్ణయానికి వచ్చినవాడిలా పలకు వెళ్లాడు. గబగబా బట్టలు మార్చుకున్నాడు. బీరువా తెరిచాడు. ఐదొం ద రూపాయల్ని పర్సులో పెట్టుకున్నాడు. తలుపులు మూసి తాళం పెట్టాడు. గేటు దాటి రోడ్డుమీదకు వచ్చాడు.

జేబుల్లో చేతులుంచుకుని గమ ం తెలిసినవాడిలా నడవటం మొదలుపెట్టాడు. ఆలోచన బాగానే వుంది. మార్గం తె లిసింది. కానీ ఎలా? తనెప్పుడూ అలా వెళ్లలేదు. గత అనుభవం లేదు. ఏం చెయ్యా లి?

ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

ఆ రోడ్డు దాటాడు. మెయిన్ రోడ్డుమీదకు తిరిగాడు. ఒక్క మనిషి కూడా కనపడలేదు. కొంచెం దూరంలో నాలు రోడ్ల కూడలిలో రిక్షాలు ఆగి వున్నాయి. అందులో మనుషులు ముడుచుకు పడుకున్నారు. వాళ్లలో ఎవడినో నిద్రలేపాలి. వాడి ద్వారా తను కార్యం సాధించ ాలి.

ఇంతలోనే వెనుకనించి రిక్షా వ స్తున్న చప్పుడు వినపడింది. వెనక్కు తిరిగాడు. అతనే..ఆ రిక్షావాడే. ఇంతకుముం దు కంపెనీ స్త్రీని ఎక్కించుకుని వెళ్లిన రిక్షావాడు.

జోగారావు కళ్లు మెరిశాయి.

రిక్షాను ఆపాడు.

ఎక్కడికి వెళ్లాలని అడిగాడు ఆ మనిషి.

"ఎక్కడికో నువ్వే తీసుకెళ్లాలి. నాకు తెలీదు..కొత్త.."

వాడికి అర్థమయింది.

"ఎక్కండి"

"మరీ చవకబారు చోటుకి వ ద్దు..కొంచెం ఖరీదయినా ఇబ్బంది లేదు"

"నాకు తెలీదా బాబూ..రేటు ని బట్టే ఆడది..మీకేం దిగుల్లేదు...నాదీ పూచీ"

అంటూ గబగబా రిక్షాను ముందు కు లాగించాడు.

జోగారావుకు ఏదోలా వుంది. భయంగా వుంది. బాధగానూ వుంది. శ్యామలకు అన్యాయం చేస్తున్నందుకు. అన్నీ తెలిసే ఇలా చెయ్యాల్సి వస్తోందనుకున్నాడు. ఒక్కోసారి అన్యాయం అనుకుంటే సదర్దు..ముందు తనకు తను న్యాయం చేసుకోవాలి గదా-

కొంచెంసేపటికి రిక్షా ఆగింది. చిన్న సందులో ఓ డాబా ఇంటిముందు ఆగాడు.

రిక్షావాడే తలుపు తట్టాడు. తె రిచుకుంది. ఏదేదో మాట్లాడాడు.

వచ్చి "వెళ్లండి. ఈ రోడ్డు చి వర్నే వుంటాను. దిగుల్లేదు. సంసారం ఆడదే..ఎప్పుడూ డబ్బుకు ఇబ్బం ది.."

అన్నాడు.

జోగారావు ఆ ఇంట్లోకి వెళ్లాడ . తలుపు మూసుకుంది. వెళ్లగానే గదంతా కటిగా వున్నట్లనిపించింది బెడ్ లైటు కా ంతిలో-

"లైటు వేసేదా?" అడిగింది ఆ మె-

"వద్దు..."

"ఒక్కసారి వేస్తాను. నన్ను బాగా చూడాలి కదా" అంటూ ట్యూబ్‌లైటు ఆన్ చేసింది.

ఆ వెలుతుర్లో ఆ మనిషిని చూశాడు. బావుంది. పాతికేళ్లు దాటి వుండవు. కళగా వున్న మొహం. సన్నగా, నాజూగ్గా వుంది. మంచి శరీరం రంగు..నవ్వుతున్నట్టున్న పెదవులు, మొనతేలిన గడ్డం.

మళ్లీ లైటార్పింది.

"రండి" అంటూ అతన్ని బెడ్‌రూములోకి తీసుకు వెళ్లింది. కూర్చున్నాడు బెడ్ మీద.

ఏదోలా వుంది. రెండుగదుల ఇల్లు. ఎక్కడికక్కడే అందంగా అమర్చివున్నాయి.

"బట్టలు మార్చుకుంటారా?"

"నీ పేరు?"

"అవసరమా? ఐతే చెబుతాను. వందన"

"బావుంది. ఎంత?"

"రాత్రంతా వుంటారా?"

"ఊహు..ఓ గంటలో వెళతాను."

"ఏం నచ్చలేదా నేను"

"అదేం కాదు. నా కథ వేరు. ఇలా రావటం నాకిదే మొదటిసారి. ఏదోలా వుంది. రావటం ఇష్టం లేదు. కానీ రాక తప్పలేదు. అందుకే ఈ టైములో.." అంటూ నసిగాడు.

"ఎందుకు?" అన్నది అతడి పక్కనే కూర్చుంటూ-

"చెబితే సిల్లీగా వుంటుంది. వద్దులే.."

"ఫర్వాలేదు చెప్పండి..నేనేమీ అనుకోను"

జోగారావుకు చెప్పక తప్పలేదు. తమ అన్యోన్యత గురించీ, శ్యామల ఆరోజు ఉదయం వూరెళ్లటం, తను విరహాగ్నిని భరించలేకపోవటం అన్నీ వివరంగా చెప్పాడు.

వందన నవ్వి "అప్పుడప్పుడు ఇలా జరుగుతూనే వుంటుంది. మీభార్య కూడా మీలాగానే శృంగారంలో బాగా యాక్టివ్‌గా వుంటుందా?" అనడిగింది.

"అవును. నాకంటే ఎక్కువ చురుగ్గా వుంటుంది. నేను లేకుండా ఒక్కక్షణం కూడా వుండలేదు.."

"మీరు కూడా వుండలేరు కదా" అన్నది.

"అవును. వుండలేను."

"మరి ఇలా వచ్చారేం?" అన్నది.

"చెప్పానుగదా..ఒంటరితనాన్ని తట్టుకోలేక, విరహాన్ని భరించలేక, అలవాటయిన సుఖాన్ని కోరుకుంటూ ఇలా రాక తప్పలేదు.."

"నాదొక సందేహం..అడగమంటారా?" అన్నది వందన.

"ఏమిటి?"

"కోరికలు, సుఖం, విరహం ఎవరికయినా ఒక్కటేనా?"

"అంటే?"

"అంటే మగాడికయినా ఆడదానికయినా ఒక్కటేనా?"

"ఆ మాటకొస్తే మగాడికంటే ఆడదానికే విరహం ఎక్కువగా వుంటుందిట.."

"అయితే విరహాన్ని తట్టుకోలేక అక్కడ మీభార్య కూడా మీలాగే ఓ మగాడ్ని వెతుక్కుంటూ.." వందన మాట పూర్తికాలేదు.

షాక్ కొట్టినవాడిలా స్ప్రింగ్‌లా లేచి నిల్చున్నాడు జోగారావు. క్షణంలో అతను రోడ్డుమీద గబగబా నడుస్తున్నాడు. ★

